నేటి దినపత్రిక
18వ
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,31 మార్చి 2025 8 పేజీలు

## రంజాన్ కానుక అందించేందుకు
# ఎమ్మెల్యే చింతమనేని ఏర్పాట్లు



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** రంజాన్ సందర్భంగా నియోజకవర్గం లోని పేదముస్లింలకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ రంజాన్ కానుక అందజేయ నున్నారు. సోమవారం తెల్లవారుఝామునుంచిదెందులూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లోని పేద ముస్లింలకు రంజాన్ సందర్భంగా మటన్ పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధం చేశారు. దాదాపు 1.2టన్నుల మటన్ ను నియోజకవర్గంలోని పేద ముస్లింలకు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం సాయంత్రంపెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామానికి చెందిన ముస్లిం మత పెద్దలు,ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని కలిసి పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదర,సోదరీ మణులందరికీఎమ్మెల్యే రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లింలకు
# రంజాన్ శుభాకాంక్షలు

### మంత్రి పార్ధసారధి



**నూజివీడు,మేజర్‌న్యూస్:** పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణశాఖ,సమాచారపౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో,ఆనందంగాపండుగ చేసుకోవాలన్నారు. అల్లాహ్‌దయతో ప్రజలంతాసుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

### ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**రంజాన్ పర్వదినం సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు) తెలిపారు. రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. అల్లాహ్ దీవెనలతో సకల శుభాలు కలగాలని ఎంపీ మహేష్ కుమార్ ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

### జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లాలోని ముస్లింలకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి రంజాన శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ అని పేర్కొన్నారు.ముస్లింలు రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ విశ్వావసు
# నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు







- కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,జడ్పీ చైర్ పర్సన్
- తెల్ల చొక్కా పంచెకట్టు,కండువాలు ధరించిన పలువురు జిల్లా అధికారులు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఏలూరులోని గిరిజన భవన్‌లో ఆదివారం ఉగాది వేడుకలలో జడ్పీ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ,జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి,డిఆర్‌వో వి.విశ్వేశ్వరరావు, ఐటిడిఏ పిఓ రాములు నాయక్,ఆర్డీవో అచ్యుత అంబారీష్,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో సంప్రదాయ వస్త్రాలైన తెల్ల చొక్కాపంచెకట్టు, కండువాలు ధరించి పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు. అనంతరం గిరిజన

- తరువాయి 2లో..

# జిల్లా అన్ని రంగాలలో పురోగమించాలి

అందరి జీవితాలలో సుఖసంతోషాలు వెల్లివిరియాలి ..





**భీమవరం,మేజర్‌న్యూస్:** విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో ఆదివారం ఘనంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్‌కు మంగళ వాయిద్యాల నడుమ దేవాదాయ ధర్మాదాయ శాఖ,వేద పండితులు,అర్చకులు స్వాగతం పలికగా,ఉగాది పండుగ సందర్భంగా గోమాతకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,ఆచంటఎమ్మెల్యేపితాని సత్యనారాయణ, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు,

- తరువాయి 2లో..

## ఉగాది వేడుకల్లో సిఎంతో
# కలిసి పాల్గొన్న మంత్రి పార్ధసారధి



**విజయవాడ/ఏలూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం నారా చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉగాది వేడుకలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పాలొన్నారు.

# వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్టు

- నగలు,నగదు స్వాధీనం - రిమాండ్‌కు తరలింపు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరులో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళను హత్య చేసి నగలు,నగదు దోపిడీ చేసిన నేరంలో ముద్దాయిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి చోరీ సొత్తును రికవరీ చేసిన పోలీసులు. ఈ నెల 27న ఏలూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెన్నవల్లి వారి పేటకు చెందిన చనపతి రమణమ్మ చీట్ల రమణమ్మ (65) ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఓ వ్యక్తి చొరబడి, నైలాన్ తాడుతో మెడకు బిగించి హత్య చేసి,చేతులు,

- తరువాయి 2లో..

## రిమాండ్‌లో ఉన్న
# గంధం శాంత కుమారి ఆత్మహత్య

- ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన నేరంపై ఏలూరు జైలుకు
- చివరకు ఆమె మృతితో,తల్లి తండ్రి లేక అనాధలైన పిల్లలు





(భార్యాభర్తల ఫైల్ ఫోటో )

**ఏలూరు/జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ఏలూరులోని జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న గంధం శాంత కుమారి అనే యువతి ఆత్మహత్య చేసుకుని మరణించింది. ఏలూరు జిల్లా జైల్లోబ్యారక్‌లో చున్నితో ఉరికి వేలాడుతూ కనిపించిన శాంతికుమారిని జైలు సిబ్బంది ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు

- తరువాయి 2లో..

# రిమాండ్‌లో ఉన్న గంధం శాంత కుమారి ఆత్మహత్య

**మొదటిపేజి తరువాయి**

వైద్యులు నిర్ధారించారు. ఇటీవల భర్తను ప్రియుడుతో కలిసి హత్య చేసిన కేసులో వారిద్దరిని అరెస్టు చేసి పోలీసులు ఏలూరు జిల్లా జైలుకు రిమాండ్‌కు తరలించారు. జీలుగుమిల్లి మండలం తాటాకులగూడెంకి చెందిన గంధం శాంతి కుమారి ప్రియుడితో కలసిభర్త గంధంబోసును హత్య చేసినట్లు అంగీకరించడంతో ఈ నెల 24న జీలుగుమిల్లి పోలీసులు కోర్టుకు పంపగా శాంత కుమారిని ఏలూరు జిల్లా జైలుకు తరలించారు. జిల్లా జైల్ నందు రిమాండ్ ఖైదీగా ఉన్న శాంతకుమారి తనఒంటిపై ఉన్న చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.భర్త గంధం బోస్(36)ను హత్య చేయడం తదనంతరం రిమాండ్ ఖైదీగా ఉండి ఆత్మహత్య చేసుకోవడం తల్లిదండ్రుల ఇద్దరు మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు. ఎంతో సంతోషంగా బోసు, శాంతకుమారి తమ పిల్లల తో జీవించే వారిని ఎందుకు ఇలా జరిగిందో తెలియదు ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జంట చూడముచ్చటగా ఉండేదని, ఎక్కడికి వెళ్ళినా కలిసే వెళ్లేవారని ఏ రోజు ఇద్దరు గొడవ పడటం చూడలేదని అంటూ ఇటువ ంటి పరిస్థితుల్లో ఇద్దరూ మరణిస్తారని కలలోనైనా ఊహకు రానిదని కొందరు బోరున విలిపించారు. ఆ పిల్లలకు చేదోడు ఎవరు అంటూ ఆవేదన వెలుబుచ్చారు. వారికి దేవుడే దిక్కు అంటున్నారు స్థానికులు.

## తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న రంగరాజు

**ఉండి,మేజర్ న్యూస్ :** తెలుగు భాషకు కవిగా, రచయితగా సేవలు అందిస్తూ నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న డాక్టర్ గాదిరాజు రంగరాజు అభినందనీయుడని వైఎస్ఆర్ పార్టీ జిల్లా నాయకులు గుండాబత్తుల సుబ్బారావు అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా శ్రీరామక్షేత్రంలో ఆదివారం తొలిఉగాది పురాష్కారం దేవాలయం తరపున అందించి రంగారాజును సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా విభిన్న రంగాల్లో ప్రతిభ సాటే వారికి ఈ పురస్కారాలు ఇస్తాం అన్నారు. విజయదుర్గ సాంస్కృతిక సంస్థ నాయకులు,ముదునూరి గోపాలరాజు,మాసాబత్తుల రామ కృష్ణారావు రంగరాజు చేస్తున్న సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అళగిరి ఆనంద్, శ్రీనివాస్, మాధవరాజు,నాని మేడం, శేషాద్రి శ్రీను, సురవరపు వెంకాటాచార్యులు, నళిని, తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సంఘం కండువా ఆవిష్కరించిన విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ నూతన కండువాను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదివారం ఆవిష్కరించారు. ఆదివారం జరిగినఈకార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం మరింత పోరాటం చేయాలని అన్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘము రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు మెడలో నూతనంగా ఆవిష్కరించిన కండువాను వేశారు. వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో బీసీల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్నామని, ఆ పోరాటాల ఫలితంగా కొన్ని హక్కులు సాధించుకున్నామన్నారు. జనాభా ప్రాతిపదిక మీద బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని, విద్య వైద్య రంగంలో ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయటం లేదని అన్నారు. అన్ని బీసీ కులాలు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే హక్కులు కాపాడుకోగలుగుతామని అన్నారు.ఈకార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం అధ్యక్షులు పొన్నమండ ముత్యాల రావు, పట్టణ అధ్యక్షులు సందక రామకృష్ణ, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వాకా వరలక్ష్మి,నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కోప్పడ సత్యనారాయణ, నియోజ కవర్గం యువజన ప్రధాన కార్యదర్శి మోకా శంకర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు రాజులపూడి సుధీర్ కుమార్, కోలా కనకరాజు,కట్టుంగ నరేష్, పట్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి హత్య కేసులో నిందితుడి అరెస్టు

**మొదటిపేజి తరువాయి**

కాళ్లుకట్టివేసి, ఆభరణాలు దోచుకుని, సాక్ష్యాధారాలను తొలగించేందుకు మృతదేహంపై పెట్రోలు పోసి నిప్పంటించాడు. ఈ ఘటనపై ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పర్యవేక్షణలో, ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్యచంద్రరావు ,ఎస్‌డిపిఓ డి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా ఈ నెల 30వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ఏలూరు పట్టణంలోని పంపుల చెరువు రోడ్డు, వద్ద మోటార్ సైకిల్ పై వస్తున్న నిందితుడు కమ్యూనిటీ హాల్,సత్యనారాయణపేట ఏలూరుకు చెందిన చనపతి దుర్గాప్రసాద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను నేరాన్ని అంగీకరించి, తాను హత్య చేసిన విధానం వెల్లడించాడు. అతని వద్ద నుండి దోచుకున్న ఆభరణాలు, నగదు, మోటార్ సైకిల్‌ను రికవరీ చేశారు. అతని వద్ద నుండి 57గ్రాములు బంగారం సూమరు వాటి విలువ 4లక్షలు,నగదు ఒక వెయ్యి రూపాయిలు,సూజికి మోటార్ సైకిల్ (ఎపి40ఇఎల్1819) స్వాధీనం చేసుకు న్నారు. దర్యాప్తులో పాల్గొన్న అధికారులు: 1 టౌన్ ఇన్స్పెక్టర్ జి.సత్యనారాయణ, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బి.ఆది ప్రసాద్, ఏలూరు 1 టౌన్ ఎస్ఐ ఎస్‌కె మదీనాబాషా,1 టౌన్ ఎస్ఐ బి.నాగబాబు,భీమడోలు సర్కిల్ సిఐ యు.జె.విల్సన్, సిఐ గణపవరం సర్కిల్.ఎం.వి.సుభాష్,పిసిఎస్ ఆర్. మోహన్ కృష్ణ, బి. నాగార్జున,ఎన్. శేషు కుమార్, ఎ. యశ్వంత్ కుమార్, టి.సురేష్ కుమార్, ఎండి. రుహుల్లా ఈ రోజు నిందితుడిని పిజెసిజె కోర్ట్ ఎదుట ప్రవేశపెట్టి రిమాండ్‌కు పంపించారు.ఈ కేసు దర్యాప్తులో అత్యంత ప్రతిష్టాత్మకంగా వ్యవహరించిన పోలీసు బృందాన్ని ఏలూరు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అభినందించారు.

# జిల్లా అన్ని రంగాలలో పురోగమించాలి

**మొదటిపేజి తరువాయి**

జిల్లా నీటి సంఘం అధ్యక్షులు మురలీకృష్ణ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతిని వెలిగించి విశ్వావసు నామ ఉగాది వేడుకలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉగాది పర్వదినం రోజున భగవంతుడు, మావుళ్ళమ్మ తల్లి ఇచ్చిన ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలు ఆనందంతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంతో వ్యాపారాల అభివృద్ధితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకాంక్షించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విశ్వావసు నామ ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ విశ్వావసు నామ ఉగాది సందర్భంగా అన్ని రంగాల వారికి శుభం కలగాలని ఆకాంక్షిస్తున్నా నన్నారు.ఇంత వైభవంగా ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వావాస నామ సంవత్సరం గ్రహ స్థితులు అందరికీ అనుకూలంగా ఉన్నాయని, అందువల్ల అందరం సమిష్టిగా కృషిచేసి పశ్చిమగోదావరి జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్దాం అన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ కనుల పండుగగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు జరుగుతున్నాయని, పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. వేద పండితులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాసనసభ్యులు జిల్లా అధికారులకు వేద ఆశీర్వచనాలు అందించి ఆశీర్వదించారు. పలువురు కవులు కవి సమ్మేళనం నిర్వహించి ఆహుతులను ఉత్సాహపరిచారు. కవి సమ్మేళనంలో భీమవరంకి చెందిన డి.రామనాగేశ్వర రావు, పంపన సాయిబాబు, చిర్రావూరి లక్ష్మీనారాయణ, కాళ్లకూరిశర్మ వేదికపై వారి చూపిన సాహిత్య పట్టమను అభిమానులను, అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు వండర్ కిడ్స్ పాఠశాల విద్యార్థులచే భరతనాట్యం భారతీయ విద్యా భవన్ పాలకొల్లు విద్యార్థులచే ఈ ఉగాది పండుగ క్లాసికల్ డాన్స్,శ్రీ చైతన్య స్కూల్ భీమవరం విద్యార్థులచే అలరుల కురియగా కూచిపూడి నృత్యం,శ్రీ ఉమా కూచిపూడి నాట్య కళాక్షేత్రం భీమవరం వారిచే ఓం శార్వాణి– ఓం రుద్రాణి, కూచిపూడి నృత్యం, శ్రీ చైతన్య స్కూల్ భీమవరం విద్యార్థులచే మూషిక వాహన కూచిపూడి నృత్యం, శ్రీ ఉమా కూచిపూడి నాట్య కళాక్షేత్రం వారిచే స్వాగతం కూచిపూడి నృత్యం, శ్రీ చైతన్య స్కూల్ భీమవరం విద్యార్థులచే అవురా అవురా కూచిపూడి నృత్యం,శ్రీ ఉమా కూచిపూడి నాట్య కళాక్షేత్రం భీమవరం వారిచే శంభో కూచిపూడి నృత్యం, శ్రీ బార్డోలి స్కూల్ విద్యార్థులచే శివతాండవం నిత్యం ఆధ్యాంతం సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.చివరిగా కవులను, కళాకారులను, సంఘ సేవకులను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా శాలువా కప్పి,మెమెంటో, సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా సన్మానించారు.ఆహుతులకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ,జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయశాఖ అధికారి,వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాకారులు, కవులు, విద్యార్థులు, చిన్నారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సినీ కళా విశారద రామారావుకు కళారత్న అవార్డు



**విజయవాడి/ఏలూరు, మేజర్ న్యూస్:** విజ యవాడలో ఆదివారం నిర్వహించిన ఉగాది సంబరాలలో సినీ కళా విశారద, ఎస్‌వి రామా రావుని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కళారత్న అవార్డుతో సత్కరిస్తున్న దృశ్యం.

## నేడు కలెక్టరేట్‌లో జరగవలసిన పిజిఆర్‌ఎస్ రద్దు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జరగవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)ను రద్దుప రిచినట్టు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు సెలవు కావున ఈనెల 31వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దుపర్చుడమైనదని తెలిపారు.

## వైభవంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు

**మొదటిపేజి తరువాయి**

భవనంలో ఉగాది ఉత్సవాలను పండితుల మంత్రోచ్చారణల మధ్యజ్యోతి ప్రజ్వలన గావించి జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి ప్రారంభించారు.తదనంతరం నాట్యాచార్య గండికోట రాజేష్ శిష్య బృందం, ఐటీడీఏకి చెందిన బాలికలు, నిర్వహించిన సాంస్కృతిక ఆకట్టుకున్నాయి.

ఆతరువాత జటావల్లభూల సాయిరాం ఆధ్వర్యంలో ఇలింద్ర పర్తి శ్రీనివాసరావు,డాక్టర్ విప్పర్తి ఎన్‌విఎస్ఎన్ మూర్తి,పట్టా సుదర్శనాచార్యలతో కవి సమ్మేళనం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. అనంతరం శ్రవణానందంగా సుదర్శన శ్రీనివాస ఆచార్యులు పంచాంగ శ్రవణం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామసంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. శాస్త్రోక్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉగాది ఉత్సవాలు ఏర్పాటు చేశామన్నారు. ఉగాది వేడుక ప్రాంగణాన్ని మామిడి అరటికాయలు చెరుకుగడలతో చక్కగా అలంకరించుకోవడంతో పాటు ఆంధ్ర కల్చర్‌తో చాలామంది దోతీలు చీరలు ధరించి వేడుకలకు హాజరవ్వడం హర్షదాయకమన్నారు. 3వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో అత్యంత తొందరగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపేందుకు ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు చిత్తశుద్ధితో వేగంగా పనిచేయాలన్నారు. గత ఏడాది కంటే మరింత మెరుగైన క్రమంలో ప్రజలకు సేవలు అందించేందుకు తనతో పాటు జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ అమలు చేసే అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నూరు శాతం ప్రజలకు చేరవేస్తామని ఆమె స్పష్టం చేశారు.జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఆనందంగా ఉండాలని, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి,జడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ లకు, వేద పండితులు, అర్చక స్వాములు సుదర్శన శ్రీనివాసచార్యులు, గూడూరు శ్రీనివాసరావు కందుకూరి రామ బ్రహ్మానందం తుములూరు వెంకట నాగ శ్రీధర్ శాస్త్రిలచే వేదఆశీర్వచనాలు అందించారు.

కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, సెట్వెల్ సీఈవో ప్రభాకర్, ఉద్యాన శాఖ డిడి ఎస్ రామ్మోహన్.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, డీఈవో పి. లక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి.శారద, డిపిఆర్ఓ ఆర్‌విఎస్ రామచంద్రరావు, ఇరిగేషన్ ఎస్ఈ పి.నాగార్జున రావు, డాక్టర్ మల్లికార్జునరావు,సహాయ పర్యాటక శాఖ అధికారి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారధి ఎన్టీఆర్ - అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు



– రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** సంక్షేమ సారధి ఎన్టీ రామారావు అయితే అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసు తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శనివారం మండలంలోని కంద్రిక గూడెం, బుట్టాయగూడెం, రెడ్డి గణపవరం, దొరమామిడి, కోయరాజమండ్రి, మంగయ్యపాలెం, అంతర్వేది గూడెం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనమని , మొదటి గెలుపు ఒక చరిత్రఅని ఆయన కొనియాడారు. నటసార్వభౌమ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారని ఆ ముహూర్తబలం గొప్పది పునాది గట్టిది కాబట్టే పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిందని, తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు ఎన్టీ రామారావు అని ఆయన తెలియజేశారు. సమాజమే దేవాలయమని ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో అప్పట్లో ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మాజీ మండల అధ్యక్షులు నల్లూరి కృష్ణమోహన్,నాయకులు గద్దె అబ్బులు, మనెల్లి బాలు, దెయ్యాల. కృష్ణమోహన్,బడిశా ముత్యాలరావు, మొడియం సింగరాజు పాయం.అరుణ్, మడకం రామకృష్ణ,బొబ్బర ఎలీషా, చిలకమూడి సుధాకర్,కలగర రాము, కుందుల శ్రీను, పసుమర్తి భీమేశ్వరరావు, మందపాటి మోజేష్,మాటూరు ముసలయ్య,వరకా కృష్ణంరాజు,మాణికుల శ్రీను, పైదా వసంతరావు,సుంకర వెంకట్రావు,ముమ్మడివరపు రమణ పుసులూరి అచ్యుతరావు,గన్నిన సూరి చంద్రం, గంద్రల జాన్, గన్నిన సత్యనారాయణ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రావధాని రమాకుమారికి 'పుల్లాబొట్ల' స్మారక సాహిత్య పురస్కారం



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక రామకృష్ణాపురం సాహిత్య మండలిలో ఆదివారం నిర్వహించిన ఉగాది సాహిత్యోత్సవ సభలో శ్రీరామ మూర్తి కుటుంబ సభ్యుల చే ప్రముఖ నేత్రావధాన శిరోమణి, ప్రజ్ఞాపూర్ణ విశ్రాంత ఉపాధ్యాయిని కాశీ బోట్ల రామా కుమారికి అందజేశారు. వివిధ రంగాలలో ప్రజ్ఞ కలిగిన డా.నిడమర్తి లలితా కామేశ్వరి (సాహిత్య రంగం),వెంపరాల రామలక్ష్మి (సంగీత రంగం),ఎం.వి.రమణ (పౌరాణిక నాటక రంగం), రమ్యకృష్ణ (సాంఘిక నాటక రంగం), కుమారి కె.పూర్ణశ్రీ (నృత్య రంగం),పోడూరీ కనక దుర్గ (సేవారంగం)కు ఉగాది పురస్కారం లతో సత్కరించారు. తొలుత నాట్యాచార్య దువ్వి హేమసుందర్ శిష్య బృందం చే నిర్వహించిన స్వాగత నృత్యం సభికులను ఎంతగానో ఆకట్టు కున్నది. వేదాంతం విష్ణు ప్రియచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. భవన అభివృధిలో భాగంగా ఏర్పాటు చేసిన నూతన ద్వారమునకు సంస్థ ఉపాధ్యక్షులు గరికపాటి కాళిదాసు కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కత్తిరించి ఆవిష్కరించారు.

సభా కార్యక్రమములో పెదపాటి రామక్రిష్ణ,చప్పిడి సత్యనారాయణ, ఈదర రమణ ప్రసాద్,ఆలపాటి నాగేశ్వర రావు ఆత్మీయ అతిథి లుగా పాల్గొని సాహిత్య మండలి స్థాపన గురించి దాని అభివృధి కే కార్యదర్శి పురుషోత్తమ రావు చేస్తున్న కృషి గురించి తెలియజేశారు. సంస్థ అభివృధికి ఆర్ధిక సహాయం అందించిన ఆలపాటి నాగేశ్వర రావు ,పెదపాటి రామకృష్ణ, పుల్లాభొట్ల సత్యవాణి, పుల్లాభొట్ల మధుసూదన్ ,సంస్థ కు నూతన మైక్ సెట్ అందించిన పద్మకుమారి శ్రీనివాసరావులను కార్యదర్శి పురుషోత్తమ రావు ఘనంగా సత్కరించారు. కార్యదర్శి పుల్లాబోట్ల పురుషోత్తం మాట్లాడుతూ కోరినవెంటనే మడుపల్లి మోహన గుప్త వారి సంస్థ మేనేజర్ శ్రీనివాసన్‌చే 2 సౌండ్ బాక్స్‌లు సమకూర్చి నందుకు కృతజ్ఞత తెలియజేశారు.ఆర్థిక సహాయం చేసిన దేవరకొండ అత్యుత కృష్ణ కుమార్, ఎండి. ఖాజావళి, పుల్లాబోట్ల రామబాలజీ, విజయలక్ష్మి, కె.విసత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థను మరింత అభివృధి పరిచేందుకు ప్రణాళికను సభికులకు తెలియ జేశారు.ప్రధాన కార్యదర్శి పుల్లాబోట్ల పురుషోత్తమ రావు సభానిర్వహణ చేసారు.

# పలు దేవాలయాల్లో రెడ్డి అప్పలనాయుడు ప్రత్యేక పూజలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు వారి నూతన సంవత్సరం విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఏలూరు నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు శు భాకాంక్షలు తెలిపారు. ఏలూరులోని 34వ డివిజన్ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం, పవర్ పేట లోని శ్రీ సూర్య భగవానుడు దేవస్థానం,39 వ డివిజన్ బాలయోగి వంతెన దగ్గర ఉన్న శ్రీ శ్రీ శ్రీ హనుమాన్,గండి పోచమ్మ అమ్మవార్ల దేవస్థానంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవన్నామస్మరణతో, షడ్రుచుల సమ్మేళనంతో నూతన సంవత్సరాన్ని ఘనంగా స్వాగతిస్తున్న నా బంధు మిత్ర సోదర సోదరీమణులకు, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, జనసేనపార్టీ కుటుంబ సభ్యులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.. అనాదిగా వస్తున్న ఆచారాలను, సంస్కృతి –సాంప్రదాయాలను అత్యంత ఆనంద సంబరంగా వేడుకలు చేసుకుంటున్న తెలుగు ప్రజలందరికీ, ఈ సంవత్సరం ఆయురారోగ్య సౌభాగ్య సంతోషాలతో నిండాలని సుఖసం తోషాలూ, అష్టైశ్వర్యాలూ ప్రసాదించాలని ఆభగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నౌడూరు వాసు,శీర్ల వాసు, గంట రాం బాబు, యండమూరి దుర్గారావు, బూరాడ పూర్ణ,కోరాడ రెడ్డి, జనసేన నాయకులు బొత్సమధు,వినోద్,జనసేన రవి,ఇద్దుంచిరంజీవి పాల్గొన్నారు.

# ఐటీడీఏ పీవోచే ఎస్టీ ఎంప్లాయిస్ డైరీలు ఆవిష్కరణ





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాములు నాయక్ చే ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా డైరీలను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. తొలుత సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఏలూరు గిరిజన భవన్లో ప్రాజెక్టు అధికారితో మాట్లాడుతూ మైదాన ప్రాంత గిరిజనులకు ప్రత్యేక బడ్జెట్ ద్వారా సంక్షేమ,అభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యతను ఇప్పించాలని కోరారు.మైదాన ప్రాంత ఆదివాసీ నాయకులు నేతృత్వం వహించే సంఘాలను ఐటిడిఏ నిర్వహించే కార్యక్రమాల్లో విస్మరిస్తున్నారని,ఈ వివక్షను నిర్మూలించాలని వెంకటేశ్వర్లు బృందం కోరింది. జిల్లా కేంద్రంలో మైదాన ప్రాంత సమస్యలను స్వీకరించడానికి, పరిష్కరించడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని బృందం కోరింది.అనంతరం స్థానిక బహుజన నాయకులతో కలిసి ఉగాది వేడుకల్లో ప్రభుత్వ అవార్డులను స్వీకరించిన ప్రముఖ కళాకారులు , గాయకులు జెండా సుభానిని, సోమ్లా నాయక్ ని బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ బృందం సన్మానించింది.ప్రతి విద్యార్థి ఇంట భారత రాజ్యాంగం ఉండాలనే ముఖ్య లక్ష్యంతో జర్నలిస్ట్ దేవరకొండ లలిత చే సంకలనం చేయబడిన ద్విభాషా రాజ్యాంగ పుస్తకాలను అందరికీ అందరికీ బహుకరించడమైనది.ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్టు అధికారి విజయరాజు, మేతర అజయ్ బాబు, సూర్య ప్రకాష్, కొమ్మోజు శ్రీనివాసరావు, శ్రీవిద్య, ఇజ్రాయిల్ రాజు,జనార్ధన్,సిరమయ్య,, రాజకుమార్, కోటేశ్వర రావు, పూనెం రాజు, కురస జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని నిర్మాణానికి త్వరలో విరాళాల సేకరణ



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ప్రధాని మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడుకి వారి కుటుం బానికి,ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు శ్రీ విశ్వావ సు తెలుగు కొత్త సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి. త్వరలో సీ.ఎం.చంద్రబాబు ఆదేశాలతో మీముందుకు విరాళాలు సేకరించటానికి వస్తానని, అమరావతిలో పలు శంకుస్థాపనలు చేయటానికి వస్తున్న ప్రధాన మంత్రి మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నామని వైష్ణవి,ఆమె తండ్రి డా.మనోజ్ పేర్కొన్నారు.

# శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరరామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందువి శ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది.సందర్భంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు, పంచాంగ శ్రవణం చేసినవారు భమిడిపాటి వెంకన్న,ఈకార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు, సూపరిండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో ఆర్యవైశ్యులు చేరిక




**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి జనసేన పార్టీలో ఆర్యవైశ్యులు వందమంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఉగాది సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉగాది పండుగను జరుపుకొని అందరూ కలిసి జరిపారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా పోలవరంశాసనసభ్యులు చిర్రిబాలరాజు పాల్గొని ఆర్యవైశ్య సంఘ పెద్దలు, నాయకులు, వీర మహిళలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వం, భావజాలం, సిద్ధాంతాలు నచ్చి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో జనసేనపార్టీ తీర్థం తీసుకోవడం జరిగిందని పార్టీలో చేరిన పలువురు పేర్కొన్నారు.అలాగే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ అలాగే మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ఆర్యవైశ్య సంఘం నాయకులకు జనసేన పార్టీ కండువా కప్పిఆహ్వానించారు.శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ తెలుగు కొత్త సంవత్సరంఅందరూబాగుండాలి,మరెన్నో ఆరోగ్యకర మైన పండుగలు తామంతా కలిసిగట్టుగా జరుపుకోవాలి అన్నారు.ఈ నూతన సంవత్సరం సందర్భంగా జీలుగుమిల్లికి చెందిన సుమారు 100 ఆర్య వైశ్య కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. కలిసికట్టుగా జనసేన పార్టీని ముందుకు తీసుకు వెళ్తూ మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఎన్డీఏకూటమి ప్రభుత్వం ద్వారా తొందరలో మన మండలంలో అన్న క్యాంటీన్ కూడా వస్తుందని ప్రతీఒక్క పేదవారికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటాం.అలాగే గత ఏ ప్రభుత్వాలు చెయ్యని విధంగా అభివృద్ధి,సంక్షేమము వైపు బాటలు వేయిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో ఇది మంచి ప్రభుత్వం గా గుర్తింపు పొందుతూ ముందుకు వెళ్తున్నాం, కావున మన పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి నిత్యంతాను కృషిచేస్తూనే ఉంటానని అన్నారు.మండలం అభివృద్ధిలో పాల్పంచుకోవాలని అని కోరారు.ఈ కార్యక్రమంలో కక్కిరాల రాము, కక్కిరాల శ్రీనివాస్, మతంశెట్టి కిషోర్, సాదు చెన్నారావు, రేపాక రాజేష్, కక్కిరాల ఉపేంద్ర, కక్కిరాల సత్యం, కోరుకొండ జనార్దన్ రావు మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేయింగ్ మిషన్లతో బురిడీ - మోసపోతున్న ప్రజలు

**– పట్టించు కోని సంబంధిత అధికారులు**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:**ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లతో కొంతమంది వ్యాపారస్తులు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. కూర గాయలు వేసుకొన్న గిన్నెనిఅమాంతంగా పెట్టి తూకం సరిపోయి ందంటూ తీసేస్తున్నారు. కొంతమందిని నిలువెల్ల ముంచేస్తున్నారు. బ్యారన్ పొగాకు పనులకు గుంటూరు తదితర ప్రాంతాల నుండి వచ్చిన బంటా పని వారిని దారుణంగా దోచికుంటు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తూనికలు కొలత ల శాఖ జాడ కనుమరు గవడంతో పట్టించుకునే వారు లేక కొంతమంది వ్యాపారస్తులకు కాసుల వర్షం కురుస్తుంది. మండల కేంద్రమైన బుట్టాయి గూడెంలో ప్రతి శనివారం సంత నిర్వహిస్తుంటారు. ఈ సంతకు విప్పలపాడు, కంసాలి కుంట, రేగులకుంట, బూసరాజు పల్లి,పైథావారిగూడెం, కొమ్ముగూడెం కృష్ణాపురం వంటి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు సంతకు వస్తుంటారు.ఏ వస్తువు కొన్నా వేయి ంగ్ మిషన్ ద్వారా కొద్దో గొప్పో ప్రజలను దోచుకోవడం ఆనవాయితీగా మారింది. గతంలో తక్కెడి తూకం లో రాళ్లు వేసి తూస్తే నిరక్షరాస్యులకు కూడా లెక్క తెలిసేది. ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్ ద్వారా వస్తు వులు తుయడంతో చదువుకున్న వారు నిరక్షరాస్యులు ఇద్దరు మోసపోతు న్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. వేయింగ్ మిషన్ ని కొంతమంది వ్యాపారస్తులు వారికి అనుకూలంగా చేసుకొని ప్రజలను దోచుకుంటు న్నారని ఆరోపణలు వినవస్తు న్నాయి. కొన్ని వేయింగ్ మిషన్లు సక్రమంగా ఉన్న మరికొన్ని తేడాలు చూపిస్తున్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వినియోగదారులు మోస పోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై న్యాయ విచారణ జరపాలి దోషులను కఠినంగా శిక్షించాలి




**నర్సాపురం శాంతియాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న క్రైస్తవులు**

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** ఈనెల 25న రాజమండ్రిలో మరణించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ, న్యాయ విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆదివారం నర్సాపురం పట్టణంలో శాంతియాత్ర నిర్వహించారు. పార్లమెంటు నియోజకవర్గం స్థాయిలో పెద్ద ఎత్తున క్రైస్తవులు, దళిత సంఘాల ప్రతినిధులుఈకార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి పట్టణంలోని పలు వీధులలో యాత్ర కొనసాగిస్తూ న్యాయం చేయాలిఅంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, ఇటీవల కాలంలో క్రైస్తవ మత పెద్దలపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని వీటన్నింటినీ అరికట్టాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మత స్వేచ్ఛ అందరికీ ఉన్నదని, వేరే మతాన్ని పాస్టర్ ప్రవీణ్ ఎప్పుడు కించపరచలేదని పలువురు క్రైస్తవ పెద్దలు వ్యాఖ్యానించారు. ఏ క్లాస్ పారిస్ లూథరణ్ చర్చి దగ్గర పాస్టర్ ప్రకాష్అంబేద్కర్ ప్రార్థన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మునుపెన్నడు ఇంత పెద్ద ఎత్తు న క్రైస్తవులు, ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనలేదని, పాస్టర్ మృతిపై విచారణ చేయాలని ర్యాలీని చూసిన పలువురు వ్యాఖ్యానించారు. మహిళలు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాస్టర్ రూబిన్, సోడ దాసి శ్రీధర్, కాకిలేటి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొనగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, ముస్లిం మత పెద్దలు, ర్యాలీలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

## లక్ష గాజుల అలంకరణలో కుంకులమ్మవారు




**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమై గ్రామదేవత గా విరాజల్లుతున్న శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయాన్ని,అమ్మవారిని శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రకాల మట్టి గాజులతో అలంకరణ చేశారు. ఆలయ పూజారి పుసులూరి భైరవ స్వామి మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్న అమ్మవారిని దర్శించుకునే భక్తులకు సంవత్సరం పొడుగునా ఏ విధమైన ఇబ్బందులు ఆటంకాలు కలుగవని తెలిపారు.వేకువ జాము నుండి మహిళా భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం తీర్థప్రసా దాలు సేకరించారు.

## దగ్గులూరులో పుచ్చకాయ చలివేంద్రం ప్రారంభం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ప్రజాసేవ చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఆల్ మదీనా పౌండేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర దూదేకుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు హాజీ షేక్ ధరమ్ మదీనా అన్నారు. ఆదివారం పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో ఆల్ మదీనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద, పుచ్చకాయ చలివేంద్రాన్ని టిడిపి గ్రామ అధ్యక్షుడు,పాలకొల్లు మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ శాగా సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాజీ షేక్ ధరమ్ మదీనా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా పుచ్చకాయ చలివేంద్రాన్ని వేసవిలో బాటసారుల,ప్రజల దాహార్తిని తీర్చే విధంగా ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అందే కోటివీరభద్రం,వరదా ధన రాజు, రేపాక వెంకటేశ్వర్లు, కొమ్మాని కన్నారావు, పంచదార వెంకటేశ్వర రావు,షేక్ కొండా షరీఫ్, షేక్ భాషా,షేక్ సిలార్ సాహెబ్, షేక్ చాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉగాది పంచాంగ శ్రవణం



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలంలో భక్తిశ్రద్ధలతో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణాన్ని ఆలయాల్లో మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా వడాలి శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు పాల్గొన్నారు. సింగరాయపాలెం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయంలో, మండలంలో పలు గ్రామాలలో పంచాంగ శ్రవణాన్ని పఠించారు. భక్తులకు పంచాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను కనులు పండుగ భక్తులు వీక్షించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

# వైభవంగా ఉగాది కవి సమ్మేళనం







- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- పండితులకు, ఆదర్శ రైతులకు, కళాకారులకు సత్కారం

ఏలూరు,మేజర్ న్యూస్: విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలు సందర్భంగా ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 62 సంవత్సరాలు పైబడి వయసు కలిగిన 3 అర్చకులు, ఒక వేద పండితుడికి నగదు పురస్కారాలు అందించారు. ముదినేపల్లి మండలం మండవల్లి శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అర్చకులు గూడూరు శ్రీనివాసరావు, ఏలూరు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం కందుకూరి రామ బ్రహ్మానందం, ముసునూరు శ్రీ వెంకటాచల స్వామి వారి దేవస్థానం అర్చకులు వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులు, కైకలూరు మండలం శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం సప్త శతీ పారాయణదారు వెంకట నాగ శ్రీధర్ శాస్త్ర లనునగదు పురస్కారాలతో జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ ఘనంగా సత్కరించారు. వ్యవసాయ ఉద్యాన శాఖలో ఆదర్శ రైతులు ఆడం మిల్లికి చెందిన మలకపల్లి వీరరాఘవయ్య, కొయ్యలగూడెం చెందిన మద్దుకూరి కృష్ణ, దెందులూరు మండలం సీతంపేటకు చెందిన పర్వతనేని రామకృష్ణ, పెదవేగి మండలం లక్ష్మీపురంలో ఆర్గానిక్ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న ఉప్పలపాటి చక్రపాణి,పెదవేగి మండలం రాట్నాలకుంటలో కొబ్బరి కోకో సాగు చేస్తున్న సింహాద్రి గోపాలకృష్ణ లను జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, జడ్పీ చైర్ పర్సన్ ఘంట పద్మశ్రీ శాలువా పూలదండలతో సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందజేశారు.కవి సమ్మేళనం జటావల్లభుల సాయిరాంఆధ్వర్యంలో ఇలింద్ర పర్తి శ్రీనివాసరావు,డాక్టర్ విప్పర్తి ఎన్వి ఎస్ ఎన్ మూర్తి,పట్టాసుదర్శనాచార్యలతో కవి సమ్మేళనం ఆధ్యంతంఆసక్తిగా సాగింది. అనంతరం శ్రవణానందంగాసుదర్శన శ్రీనివాస ఆచార్యులు పంచాంగ శ్రవణం చేశారు. పౌరాణిక సాంఘిక సంగీతం గాయనీ గాయకులకు, పెయింటింగ్ రంగాల్లో బోడ్డేపల్లి అప్పారావు,షేక్ మహబూబ్ సుభాని, వి.రామాంజనేయులు, పూనెం జయ సాయి శ్రీను,టి రమ్యకృష్ణ, కళ్యాణి, వి.కామరాజు, ఘంటాసాల పెద్దిరాజు,ఎడవల్లి వెంకటరమణ,మాండవ రాజగోపాలకృష్ణ,బి కే బిందు, కామ సోమరాజు (సొమ్లు నాయక్), గండికోట రాజేష్ లను, వ్యాఖ్యాతిగా వ్యవహరించినఆర్టీసీ పిఆర్ఓ కె.ఎల్.వి.నరసింహారావులను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక,ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఐటీడీఏ పీవో రాములు నాయక్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, సెట్ వెల్ సీఈవో ప్రభాకర్ రావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, సహాయ పర్యాటకశాఖ అధికారి పట్టాభి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు బార్ అధ్యక్షుడు చిదంబరానికి శుభాకాంక్షలు తెలిపిన ‘బండారు’



నరసాపురం,మేజర్న్యూస్ : పట్టణానికిచెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది కలిగినీడి చిదంబరం రెండోవసారి హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కలిసి పుష్పగుచ్చం,అందచేసి, శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొండేటి శ్రీనివాస్,గునిశెట్టి సత్యనారాయణ, కలిగినీడి కుమార్, రెడ్డిం శ్రీను, నడిపూడి కృష్ణ,చల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా పాలకొల్లు పట్టణం

- అభివృద్ధి ,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- స్వార్థంతో గుండాయిజం చేసే వైసీపీ నాయకులకు తిరిగే అర్హత లేదు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కుటమీ ప్రభుత్వం పని చేస్తుందని ,రాష్ట్రంలోనే పాలకొల్లు పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా పనిచేసే ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పాలకొల్లులో ఆదివారం సాయంత్రం 27, 28, 1,8 వార్డుల్లో రూ. 76 లక్షలతో చేపట్టిన సిమెంట్ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో ఆయా వార్డుల ప్రజలు, మహిళలతో కలిసి భూమి పూజ జరిపి కొబ్బరికాయలు కొట్టారు. మంత్రి రామానాయుడు కు ప్రజలు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. మహిళలు హారతులు ఇచ్చి దీవించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాజకీయమంటే సంక్షేమం, సేవ అనేది కూటమి నాయకుల్లో భావనని అదేవిధంగా పనిచేస్తారు అన్నారు. వైసిపి నాయకులు మాత్రం స్వార్థంతో అధికారాన్ని అడ్డుపెట్టుకొని గుండాయిజం, రౌడీయిజం, దాడులు వంటి వాటికి పాల్పడుతుంటారన్నారు. అటువంటి వారు సమాజంలోనూ, పాలకొల్లు నియోజకవర్గం లో తిరగడానికి అర్హత లేదన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో 2014 -19 లో పాలకొల్లు పట్టణంలో రూ 240 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా గత వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి సున్నా అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో తలపెట్టి 80 శాతం పూర్తిచేసిన బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రం, హిందూ స్మశాన వాటిక, చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, డాక్టర్ అబ్దుల్ కలాం ఉద్యానవనం వంటి అభివృద్ధి పనులు వైసీపీ ప్రభుత్వంలో విధ్వంసానికి గురయ్యాయి అన్నారు. ఆయా పనులను మళ్లీ గాడిలో పెట్టి మిగిలిన శాతం పనులు పూర్తిచేసేలా ప్రత్యేక దృష్టి సాధించానని, పనులు జరుగుతున్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారథి,డిఈ రాజకుమార్,కుటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారుడు వెంకటరమణను సన్మానించిన జిల్లా కలెక్టర్



భీమవరం,మేజర్ న్యూస్ : విష్ణు కళాశాలల ఆవరణలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉగాది ఉత్సవాలలో భాగంగా తాడేపల్లిగూడెం రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,కాపు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ తదితరులు. ఐదున్నర దశాబ్దాలుగా వెంకటరమణ కళారంగానికి చేస్తున్న సేవల నిమిత్తం ఈ పురస్కారం అందజేశారు.

## వాసవి ఆలయంలో పంచాంగ శ్రవణం : వేద పండితుల ఆశీర్వచనం





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పురస్కరించుకొని విశేషపూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సాయంత్రం ఇరగవరం గ్రామానికి చెందిన పీసపాటి పాల శంకర వరప్రసాద్ యజ్వ సిద్ధాంతి చే వేదస్వస్తి, పంచాంగ శ్రవణం, అనంతరం ఆశీర్వచనీయం పండిత సత్కారం కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొర్లేపర రాము, కార్యదర్శి సుందర్రావు, కోశాధికారి రమేష్, వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి అనిల్, వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సభ్యుల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు మహిళలు బహుమతులు అందజేశారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

- మండల క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక డిమాండ్




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు రేవ బి ఎజ్రా శాస్త్రి డిమాండ్ చేశారు. ఆదివారం మండల క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. గ్రేస్ మందిరం నుండి హైస్కూల్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించి జగదాంబ సెంటర్లో మానవహారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బి ఎజ్రా శాస్త్రి మాట్లాడుతూ ప్రవీణ్ మృతి పై ప్రభుత్వం నిజనిర్ధారణ కమిటీ వేసి మృత్యకి కారణమైన దోషులను శిక్షించాలని కోరారు. అంతేకాక క్రైస్తవులపై దాడిని ఖండించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవుల హృదయాలలో దిగ్భ్రాంతిని మిగిల్చారని అన్నారు. క్రైస్తవులంతా ఐక్యంగా ఉండి పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ పాస్టర్ వినోద్ కుమార్,యుపిఎఫ్ మండల అధ్యక్షులు టిసురేష్,గౌరవ అధ్యక్షులు కే అబ్రహం, డి మోజేష్,ఎం జ్యోతి బాబు, యూపీఏ అధ్యక్షులు ఎస్ సాల్మన్రాజు, సీఎన్ కుమార్, సాధు సుందర్ సింగ్, కార్యదర్శి జాన్ ప్రసాదు, సహాయ కార్యదర్శి నక్క శ్రీనివాసు, మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, బి ప్రేమ్ కుమార్, వి ధనుంజయ, పద్దం వెంకటకృష్ణ ,కొప్పుల సత్యనారాయణ, కూరం వెంకటేశ్వరరావు, తదితర క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎంహెచ్ఏ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** వై ఎం హెచ్ ఏ 121 సంవత్సరాల ఉత్సవాల్లో భాగంగా. హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వై.ఎం.హెచ్.ఏ.హాలులో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. సంస్థ ప్రతినిధులు గణపతి, నటరాజ పూజా జ్యోతి ప్రకాశంతో కార్యక్రమాలను ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వై.ఎం.హెచ్.ఏ - ఆలపాటి అనసూయమ్మ లలిత కళానిలయం విద్యార్థులు "నాట్యాచార్య" గండికోట రాజేష్ శిష్య బృందం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య రూపకాలు ఆద్యంతం విచ్చేసిన వారిని అలరించినవి. ఏలూరుకి చెందిన జోస్యుల చంద్రశేఖరేంద్ర శర్మ శ్రీ జోస్యుల వెంకట సూర్య జయేంద్ర శర్మ శిష్య బృందంచే వేదస్వస్తి శాస్త్రీయంగా జరిగినది. అనంతరం వేదాంతం విష్ణు ప్రియచే ఉగాది పంచాంగ పఠనం శ్రవణంగా సాగినది. కార్యక్రమాల నిర్వహణ కర్త కె.బి రావు స్వాగతం పలకగా సభ ప్రారంభమైనది. సంస్థ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వర రావు మాట్లాడుతూ వైఎంహెచ్ఏ తెలుగు భాషా విలువలను సంస్కృతులను పెంపొందించే కార్యక్రమాలు చేయడంలో ముందుంటుందని అవి ఏర్పాట్లలో సభ్యుల సమిష్టి కృషి ఎంతైనా ఉందని పేర్కొన్నారు. సహాయ కార్యదర్శి వేమా కోటేశ్వరరావు, కార్యనిర్వాహక కమిటీ ప్రధాన కార్యదర్శి మజ్జి సూర్య కాంతారావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకమిటీ సహాయ కార్యదర్శి ఎల్ వెంకటేశ్వరరావు (ఎల్వీఆర్) మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మోతే శ్రీనివాస నారాయణరావు, ఎంవివిఎస్ నాగేశ్వరరావు, శలా రాజబాబు కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఎంవి రవీంద్ర ఎం సూర్యనారాయణ సభ్యులు పెదపాటి రామకృష్ణ కేసా సాంబశివరావు టి లోకేశ్వరరావు, పోతునూరి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు. నగర ప్రజలు కళాభిమానులు అధిక సంఖ్యలో విచ్చేశారు అనంతరం ప్రసాదాలను అందజేశారు.

# ఏఎస్ఆర్ స్టేడియంలో ఘనంగా ఉగాది వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) విచ్చేశారు. పూజ్యశ్రీ వేదాంతం విష్ణు ప్రసాదుచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బుద్దాల శ్రీనివాస రావు,ఎం జి ఎఫ్ గుంటూరు రామరాజు ప్లాంటినం డోనర్,వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ 201 జిల్లా గవర్నర్,అతిథులుగా ఎస్ కృష్ణమూర్తి వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎం అక్బర్,ఎన్ జగదీశన్,వాసవి సుబ్బారావు,జల్లా వీరభద్రరావు, రామలింగేశ్వరరావు, జంపా సూర్యనారాయణ, విశ్వనాథ్ మాధవరావు, కొమ్మా నాగరాజు, ఏసు బాబు పాల్గొనగా వీరిని అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు బొకేలు అందజేసి దుస్సాలులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె సత్తార్, నజీర్,పెద్దపాటి జగదీష్,ఎస్ టిఓ,శ్రీనివాసరావు మహిళా అధ్యక్షురాలు మేరీ మాణిక్యం,రమా సత్యవతి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసరావు మృతిపై న్యాయ విచారణ చేపట్టాలి



**తణుకు,మేజర్ న్యూస్:** తణుకు మండలం వేల్పూరు గ్రామంలో శనివారం సాయంత్రం అనుమానస్పదంగా మృతి చెందిన కుడిపూడి శ్రీనివాసరావుది హత్య అని,ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, దళిత మహాసభ నాయకుడు చింతపల్లి గురుప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి శ్రీనివాసరావు మృతదేహంతో వేల్పూర్ లోని మద్యం షాపు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దళిత మహాసభ నాయకుడు గురుప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస్ హత్యపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని, న్యాయ విచారణచేపట్టాలని మద్యం షాపు లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మృతదేహానికి మళ్లీ పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు భార్య లక్ష్మి, కుమార్తెలు, ఇతర కుటుంబ సభ్యులతో పాటు ఇరగవరం జడ్పీటీసీ సభ్యుడు పంపన అంజిబాబు, తణుకు పరిసర ప్రాంతాలకు చెందిన 11 శెట్టిబలిజ సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల శిబిరాలపై దాడులు :10 మంది అరెస్టు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** డిఎస్పి యు. రవిచంద్ర మార్గదర్శకంలో జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు ఆదేశాల మేరకు తడికలపూడి ఎస్సై చెన్నారావు పోలీసు సిబ్బందితో కలిసి కామవరపుకోట మండలంలో జరుగుతున్న కోడిపందాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అందిన సమాచారం మేరకు తడికలపూడి ఎస్సై ,పోలీసు బృందం కోడిపందాలు నిర్వహిస్తున్న రెండు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆడమిల్లి గ్రామంకు చెందిన ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి మూడు కోడి పుంజులను. రూ.8,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిశెట్టిగూడెం గ్రామనికి చెందిన ఐదుగురి అరెస్టు చేసి వారి వద్ద నుండి 3 కోడిపుంజులు, రూ.4,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలపై తడికలపూడి పోలీస్ స్టేషన్లో సంబంధిత కేసులు నమోదు చేయడం జరిగింది. కోడిపందాలు వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల సహకారంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా అణచివేయాలని, ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్నట్లయితే తక్షణమే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై చెన్నారావు విజ్ఞప్తి చేశారు.

# రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు





**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్ :** దొర మామిడిలో జామియా మసీదులో పటాన్ బాజీఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ ప్రార్థనలలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనలు నిర్వహించారు.

ముస్లిమ్ సోదరుల సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఉంటే వ్రాతపూర్వకంగా ఇస్తే కచ్చితంగా పరిష్కరిస్తామని,ఎన్డిఎ కూటమి ప్రభుత్వంలో అందరికీ సమన్యాయం ఉంటుంది, అదర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. రంజన్ కానుకగా ముస్లిమ్ సోదరులకు నగదు 15 వేల రూపాయలు,రంజన్తోఫా కానుకగా ఇచ్చారు.

కార్యక్రమం లో మొగల్ సుభాని,పటాన్ అబ్దుల్, షేక్ ఇమామ్,షేక్ జహంగీర్ భాష,అబ్దుల్ వలి షేక్ అక్బర్,మండల జనసేన పార్టీ అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ,నాయకులు జివిఎస్ఎన్ నాయుడు , సత్యనారాయ రాజు,ఎన్డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగానమ్మ స్నాన సంబర మహోత్సవాలు

– ముఖ్య అతిథిగా హాజరైన రెడ్డి అప్పల నాయుడు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 44వ డివిజన్ గన్ బజార్ లోని బంగారు నాగన్న వీధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయంలో స్నాన సంబర మహోత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. 44వ డివిజన్ కార్పొరేటర్ పొలిమేర దాసు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రెడ్డి అప్పలనాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్నాన సంబర మహోత్సవాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించారు. ఏలూరు గన్ బజార్లో వేంచేసియున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవములో భాగంగా ఆదివారం అమ్మవారి స్నాన సంబర మహోత్సవములు వైభవంగా ప్రారంభమయ్యాయి.

గంగానమ్మ ఆలయంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ కలశాలు, ఘటాల ఊరేగింపును రెడ్డి అప్పల నాయుడు వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్,సరిది రాజేష్,ఎట్రించి ధర్మేంద్ర, స్థానిక నాయకులు తంబి,పండు, జోజి,వెంకటేష్, శ్యాము, రవి, రమేష్,రాజేష్ , శ్రీరామ్,గంగా నమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తపన ఫౌండేషన్‌లో వైభవంగా ఉగాది వేడుకలు




**– పూజా కార్యక్రమాలలో పాల్గొన్న గారపాటి చౌదరి, రేణుక దంపతులు**
**– హాజరైన ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, జనసేన నేత రెడ్డి అప్పలనాయుడు తదితరులు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరు శ్రీరామ్ నగర్ లోని తపన ఫౌండేషన్ కార్యాలయంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. గారపాటి సీతారామాంజనేయ చౌదరి, శ్రీమతి రేణుక దంపతులు ఉగాది పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వాదం, పంచాంగ శ్రవణం లో చేశారు. ఈ ఉగాది అందరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని కోరుకుంటున్నాను అని గారపాటి చౌదరి అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ఒకరిపై ఒకరు విశ్వాసంతో మెలగాలని, పండగలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. ఈ ఉగాది వేడుకలలో జనసేన పార్టీ ఏలూరు నియోజవర్గం ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, యాజ్ఞవల్క్య రాజాశ్రమ పీఠాధిపతి శ్రీకృష్ణ చరణానందభారతి స్వామి, జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, కట్నేని కృష్ణ ప్రసాద్, గుమ్మడి చైతన్య, నడపన దాన భాస్కర్, పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా తపన చౌదరి అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరిమిల్లి ఆధ్వర్యంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం




**తణుకు,మేజర్ న్యూస్ :** విశ్వా వసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆదివారం సాయంత్రం తణుకు జూబ్లీ పార్క్ వద్ద ఖాళీ స్థలంలో స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు. విశ్వా వసు నామ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెలుగుదేశం కూటమిప్రభుత్వం తణుకు నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ఆరిమిల్లి ఈ కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తణుకు పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చి కళ్యాణం తిలకించారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రత్యేక శ్రద్ధ వహించారు.వచ్చిన ప్రతి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పలు ఆలయాల్లో ఎమ్మెల్యే నాయకర్ దంపతుల ప్రత్యేక పూజలు



**నరసాపురం,మేజర్‌న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా ఆదివారం నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్యాలపల్లి లోని బండి ముత్యాలమ్మ అమ్మవారిని, కాళీపట్నం వెస్ట్ ,లక్ష్మణేశ్వరం, పట్టణంలోని బస్టాండ్ దగ్గర కనకదుర్గమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగునూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలను నర్సాపురం నియోజకవర్గ ప్రజలకు జనసేన టిడిపి బిజెపి నాయకులకు, శ్రేయోభిలాషులకు, కార్యకర్తలకు, అధికారులకు తెలుపుతూ అందరూ సుఖశాంతులతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సంస్థల సేవలు ఆదర్శనీయం




**– ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా శాంతి, సేవా సందేశాలను అందించి,అచరించిచూపిన మహోన్నత వ్యక్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని ఎమ్మెల్యే బడేటి చంటి ప్రస్తుతించారు. ఆయన చూపిన మార్గంలో నిత్యం అనేక మంది సేవాకార్యక్రమాలు కొనసాగిస్తూండడం ఆదర్శనీయమని ప్రశంసించారు. స్థానిక మెయిన్ బజార్‌లో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జావకేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. తొలుత భగవాన్ సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాదచారులు, వాహనదారులు, వ్యాపారులకు స్వయంగా జావ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి శత జయంతోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమైన శాంతి సందేశాన్ని అందించి, సేవాతత్పరతను నేర్పించిన మహోన్నత వ్యక్తి భగవాన్ సత్యసాయిబాబా అని కొనియాడారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అవసరార్థులకు సేవలను విస్తృతం చేయడంతో పాటూ, దాతలను భాగస్వాములను చేసుకుంటూ సత్యసాయి సేవా సంస్థల సేవలు చేస్తోన్న కార్యక్రమాలన్నీ ఎంతో ఆదర్శనీయమైనవని ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం వ్యాపారులందరూ గుండెధైర్యంతో ఉండే విధంగా స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామి ళ్ళపల్లి పార్థసారథి, శ్రీ సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు కానుమిల్లి శశిశేఖరరావు, పైడేటి రామారావు, టిడిపి నాయకులు అమరావతి అశోక్, ఆర్నేపల్లి తిరుపతిరావు, త్రిపర్ణ రాజేష్, కొట్టు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ వసు నామ సంవత్సరం అందరికీ శుభం కలగాలి

**విశ్వ హిందూ పరిషత్తు రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** విశ్వ వసు నామ సంవత్సరం ప్రతి కుటుంబానికి మేలు జరగాలని వృత్తి ప్రగతికి, ఆర్థిక స్థిరత్వానికి, ఆరోగ్యానికి తోడ్పడాలని, దేశానికి అభివృద్ధి, శాంతి కలుగుతాయని మన హిందూ పండుగలు సామాజిక, సంస్కృతిని ప్రతిబింబిస్తాయని విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ళ సత్యరవికుమార్ అన్నారు. వంకవారి గూడెం శ్రీ కోదండ రామాలయం నందు జరిగిన పంచాంగ శ్రవణం చేశారు. ప్రతి ఒక్కరికి తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో చాపర్ల గాయత్రి, వి.కామేశ్వరి, కె.కుమారి, కె.పుష్ప, ఎం.లలిత,జి.నర్సమ్మ,బి.రాణి,చంద్రకళ వేదుల జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడీప్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే నాయకర్



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :**మొగల్తూరు గ్రామంలో జయలక్ష్మి గణేష్ ఫైనాన్స్ కార్యాలయాన్ని ఉగాది ఆదివారం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీ డిప్ కార్యక్రమంలో మొదటి బహుమతి నాగిడి పాలెం గ్రామానికి చెందిన పొన్నమండ ఓమేష్ కుమార్ వర్మకు మోటార్ సైకిల్, ద్వితీయ బహుమతి దొంగపిండి గ్రామానికి చెందిన తమ్మ ఋషివర్మకు ఫ్రిజ్, తృతీయ బహుమతి నరసాపురానికి చెందిన కొట్టు నీరజకు వాటర్ ఫిల్టర్,నాలుగో బహుమతి పేరుపాలెం గ్రామానికి చెందిన తోట సూర్య నారాయణకు నాన్‌స్టిక్ డ్రాలో తగలగా నాయకర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కొల్లాటి గోపి, దాసరి కృష్ణాజి, లక్కు బాబి జనసేన పార్టీ నాయకులు వనమాల శ్రీనివాస్, మొగల్తూరు గ్రామ ఉపసర్పంచ్ బోనం నరసింహారావు, మొగల్తూరు మండల పరిషత్తు ఉపాధ్యక్షులు కైలా సుబ్బారావు,పేరుపాలెం సౌత్ గ్రామ మాజీ సర్పంచ్ మేళం బన్ను, అంద్రాజు దుర్గాప్రసాద్, కూనసాని నాగు, అందే సతీష్,అందే సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాదం: మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా



**కైకలూరు,మేజర్ న్యూస్ :** కలిదిండి మండల సానా రుద్రవరం గ్రామంలో శనివారం రాత్రి సమయంలో మట్టి ట్రాక్టర్ ఢీకొని అదే గ్రామానికి చెందిన బుసనబోయిన సత్యనారాయణ (42) అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది ప్రస్తుతం ఆయన మృతదేహం స్థానిక కైకలూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. మృతుడి బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద హైవే రహదారిపై ధర్నా నిర్వహించారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి అతనికి ఒక కుమార్తె కుమారుడు అ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ మట్టి తోలకాలు రాత్రి సమయంలో కూడా మితిమీరిన వేగంతో మట్టి ట్రాక్టర్లు తిరగడమే దీనికి ప్రధాన కారణంగా మృతిని బంధువులు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.